క్లుప్తంగా

గ్రామీణాభివృద్ధి కోర్సు విద్యార్థులకు వరం

కళ్యాణదుర్గం: గ్రామీణాభివృద్ధి కోర్సు విద్యార్థులకు వరమని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి అన్నారు. కళాశాలలో సోమవారం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీ ఆచార్యులు ప్రొఫెసర్ముని నారాయణప్ప, శ్రీనివాసరెడ్డి, అకడమిక్ కన్సల్టెంట్లు రామలింగయ్య, ధనుంజయ పీజీ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి కోర్సులో ఉన్న పాఠ్యాంశాల గురించి వివరించారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఎన్జీఓ సంస్థలతో పాటు ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణవేణి, లక్ష్మి, జీఎల్ఎన్ ప్రసాద్, శేషయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగమేశ్వరుడి రథానికి మరమ్మతు

సాక్షి ఎఫెక్ట్..

కూడేరు: 'పాతబడిన సంగమేశ్వరుడి రథం-పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి దేవదాయ శాఖ అధికారుల్లో చలనం వచ్చింది. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి. బాబు స్పందించి సోమవారం రథానికి మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో ఆలయ జీర్ణోద్ధరణ, సేవా కమిటీ సభ్యులు ప్రవీణ్ స్వామి, ఆర్.క్రిష్టప్ప, సంగప్ప, గ్రామపెద్దలు, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉత్సవాలు

కుందుర్పి: మండలంలోని వెంకటంపల్లిలో సోమవారం శ్రీరామస్వామి రథోత్సవ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం జల్లి మహోత్సవం, బుధవారం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. గురువారం శ్రీరామనవమి సందర్భంగా ఉదయం హోమం, మధ్యాహ్నం మడుగు రథోత్సవం, సాయంత్రం ధూళోత్సవం సందర్భంగా స్వామి రథాన్ని గ్రామంలో ఊరేగిస్తామని సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు అంజినరెడ్డి తెలిపారు.

నేటి నుంచి రాకెట్ల నారాయణరెడ్డి స్మారక క్రికెట్ టోర్నీ

ఉరవకొండ: పోరాటాల యోధుడు రాకెట్ల నారాయణరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నీకి వైఎస్సార్‌సీపీ నాయకులు, నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యే పోటీలకు దాదాపు వంద జట్లు హాజరుకానున్నాయి. యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించే టోర్నీని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు సింగాడి ధనరాజ్, వడ్ల సలీం తెలిపారు. విన్నర్ జట్టుకు రూ.50 వేల నగదు, కప్, రన్నర్ జట్టుకు రూ.25 వేల నగదు, కప్ అందిస్తారు. పోటీల్లో పాల్గొనే జట్లకు ఎంట్రీ ఫీజు లేకపోవడం విశేషం.

ప్రారంభమైన సువార్త సభలు

కంబదూరు: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా రెండు రోజుల పాటు జరిగే మహిమ సువార్త సభలు సోమవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. గుత్తి బైబిల్ మిషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ బి.అద్భుత కుమార్, దైవజనురాలు బి.మణికుమార్ హాజరై బైబిల్ సందేశాలు బోధించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి క్రైస్తవులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాహనాల వేలం రేపు

గుమ్మఘట్ట: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 13 ద్విచక్రవాహనాలను ఈ నెల 29న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎస్‌ఐ శ్రీరాంప్రసాద్ తెలిపారు. సెబ్ అధికారుల ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహిస్తామని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

ఎల్ఈడీ టీవీల వితరణ

విడపనకల్లు: సెల్కో సోలార్ లైటింగ్ ప్రైవేట్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్‌కుమార్ మండలంలోని గడేకల్లు, హావళిగి తదితర జిల్లా పరిషత్ పాఠశాలలకు ఎల్ఈడీ టీవీలు, యూపీఎస్ సోలార్ సిస్టంమ్స్,ఇతర ఎలెక్ట్రికల్ సామాగ్రిని ఎంపీపీ కరణం పుష్పావతి చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంతు, హెచ్ఎంలు నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కరణం భీంరెడ్డి, సర్పంచు సుశీల, గడేకల్లు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తక్షణసాయం అందజేత



నగదు అందజేస్తున్న దృశ్యం

విడపనకల్లు: మండల కేంద్రంలో మృతిచెందిన బెస్త వీరన్న(40) కుటుంబ సభ్యులకు సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు సుంకన్న, కురుబ గిరిబాబు, దేశాయ్ సిదార్థ, పంచాయతీ కార్యదర్శి బాషా వైఎస్సార్ బీమా పథకం తక్షణసాయం కింద రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సౌమ్య, వలంటీర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అతివలకే అగ్రతాంబూలం




వైఎస్సార్ ఆసరా చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, హాజరైన మహిళలు

- వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కు పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సంక్షేమ పథకాల్లోనూ మహిళలకే అగ్రతాంబూళం వేసి మహిళా పక్షపాతిగా నిలుస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చెప్పి మహిళలను నిలువునా మోసం చేస్తే.. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాల రుణాలను విడతల వారిగా మాఫీ చేసి మహిళలను అదుకున్నారన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో మూడో విడత వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు నిర్వహించారు. మంత్రి ఉషశ్రీచరణ్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు 'ఆసరా' చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 9,614 మంది అక్కచెల్లెమ్మలకు రూ.5.70 కోట్లను అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కంబదూరు మండలంలోనే రూ.175 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. ఎన్నికల సమయంలో మహిళలను మభ్యపెట్టడానికి 'పసుపు, కుంకుమ' పేరుతో చంద్రబాబు ముందుకొస్తే ప్రజలు చీత్కరించారన్నారు. మహిళలకు అండగా నిలుస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు, వైస్ ఎంపీపీలు భీమేష్, శ్రీదేవి, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్‌లు పద్మావతమ్మ, చంద్రశేఖర్, అమర్, శివ, చెన్నయ్య, ఎంపీటీసీలు మల్లేష్, సోమశేఖర్, నీరుగంటి మాధవి, ఈరన్న, నాగరాజు, ఏపీఎం రాజశేఖర్, నాయకులు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

మూడు స్థానాలకే మురిసిపోవద్దు




వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు పట్టుకున్న మహిళలు

- జనం గుండెల్లో జగనన్న ఉన్నారు
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్: ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో మూడు స్థానాల్లో గెలిచినందుకే ప్రతిపక్ష నేతలు మురిసిపోవడం కల్లు తాగిన కోతి గంతులేసినట్లుందని ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ సభకు విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 7,611 మంది మహిళలకు రూ. 5.32 కోట్ల చెక్కును అందజేశారు. తోబుట్టువులా ఆదుకుంటున్నారంటూ మహిళలు విప్ కాపుతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. విప్ మాట్లాడుతూ మూడు స్థానాలకే మురిసిపోవద్దని, ప్రజానేత సీఎం జగన్ ఉండగా మీ పప్పులు ఉడకవన్నారు. 98 శాతం హామీలు అమలు చేసిన ఏకైక సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం జగనన్న పరిపాలన సాగిస్తున్నారన్నారు గతంలో చంద్రబాబు రుణమాఫీ పేరుతో మహిళలను వంచించారన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు దమ్ము, ధైర్యం ఉంటే సంక్షేమ పథకాల అమలుపై గ్రామాల్లోని ప్రజల వద్దకు రావాలని సవాల్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైకేపీ ఏసీ గంగాధర్, ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ నీలవేణి, వైస్ ఎంపీపీలు రమేష్, నాగరత్నమ్మ, ఎంపీడీఓ షకీలాబేగం, తహసీల్దార్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, సర్పంచ్‌లు యోగేశ్వరరెడ్డి, పరమేశ్వర, జయరామ్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, కోటేశ్వరెడ్డి, తిమ్మక్క, అనిత, శంకుతలమ్మ, తిప్పేస్వామి, ముక్కన్న, వీరన్నగౌడ్, కోటేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు, డ్వాక్రా సంఘాల మహిళలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

మహిళలే వైఎస్సార్‌సీపీ బలం, బలగం



మహిళా సంఘాలకు చెక్కును అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

- వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ: మహిళలే వైఎస్సార్‌సీపీకి బలం, బలగం అని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ మండల వ్యాప్తంగా 995 సంఘాల్లోని 11,122 మంది మహిళలకు రూ7.57 కోట్ల మెగా చెక్కును మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అందించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులతో కలసి వారు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలితమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలతో పాటు ఎల్లో మీడియా విషప్రచారం చేస్తున్నాయన్నారు. గతంలో చంద్రబాబు నిర్వాకం వల్లే మహిళా సంఘాలు డీఫాల్ట్ అయ్యాయన్నారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలవారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారన్నారు. ఇందులో సింహ భాగం మహిళలే ఉంటారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోవు ఎన్నికల్లో ఆశీర్వదించి, మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులు, ఉప సర్పంచ్ వన్నప్ప, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, బీసీ సెల్, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న, బసవరాజు, పార్టీ రాష్ట్ర నాయకులు తేజోనాథ్, అశోక్, వడ్ల షేక్షావలి, పార్టీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబుళేసు, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్, పామిడి సలీం, ఎంపీడీఓ చంద్రమౌళి, వైకేపీ ఏసీ శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన మహిళా సంఘాల సభ్యులు

గడప గడపలో ప్రజాదరణ



సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు: జగనన్న ప్రభుత్వానికి గడప గడపలో అపూర్వ ప్రజాదరణ లభిస్తుందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు బుక్‌లెట్ అందజేసి వివరించారు. మంత్రి మాట్లాడుతూ గతంలో ఏమి కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిస్థితి లేదన్నారు. జగనన్న వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు ఇంటి ముంగిటకే పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించి పేదల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు, వైస్ ఎంపీపీ భీమేష్, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్‌లు సంధ్య, బాపూజీ, నాయకులు హరినాథ్, బసప్ప, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, ధనరాజు, లోకనాథ్, వడ్డే చంద్ర, కురుబ చిరంజీవి, మాల రాజు, డీలర్ మహేష్, కురుబ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం



రాయంపల్లిలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యేవిశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ రూరల్: మండలంలోని రాయంపల్లిలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని సోమవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అట్టడుగున ఉన్న పేద వర్గాల ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ఆమిద్యాల పీఏసీఎస్ చైర్మన్ తేజోనాథ్, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉలిగప్ప, మల్లికార్జున, సన్నప్పయ్య, బ్రహ్మానందరెడ్డి, సురేంద్ర, శశాంక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రినాథ్, జగన్నాథ్‌గౌడ్, లోకేష్, నారాయణ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధే సీఎం లక్ష్యం



భూమి పూజలో పాల్గొన్న విప్ కాపు

కణేకల్లు: అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కణేకల్లు క్రాస్-బళ్లారి రోడ్డు మార్గంలో యర్రగుంట వద్ద రూ.75 లక్షలతో నిర్మించ తలపెట్టిన కల్వర్ట్ పనులకు విప్ కాపు సోమవారం భూమి పూజ చేశారు. అలాగే రూ.50 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మరో కల్వర్ట్ పనులకు కూడా ఆయన భూమి పూజ చేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం నియోజకవర్గంలోని రోడ్లను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఎక్కడికక్కడ కొత్త రోడ్లు వేయడంతో గ్రామీణుల రాకపోకలకు మార్గం సులువైందన్నారు. ఆర్‌అండ్‌బీ డీఈఈ రవిశంకర్, జేఈ నాగేంద్రప్రసాద్, ఎంపీపీ సంధ్య, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, యర్రగుంట వైస్ సర్పంచు కెనిగుంట రామిరెడ్డి, ఎంపీటీసీ వన్నూరుసా, మండల జేసీఏ కన్వీనర్ హనుమంతరావు, కో ఆప్షన్ సభ్యుడు సర్మస్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



కళ్యాణదుర్గం: వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తూ సోమవారం కళ్యాణదుర్గంలో వాల్మీకి, బోయలు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నో ఏళ్లుగా ఎస్టీ జాబితాలో చోటు కోసం అనేక పోరాటాల చేసినట్లు వారు గుర్తుచేసుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎస్టీ జాబితాలో చేర్చే విషయాన్ని విస్మరించిందని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో రాష్ట్రంలో వాల్మీకి, బోయలను ఎస్టీలో చేర్చే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించడం గర్వించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు వైఎస్సార్‌సీపీకి రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు బిక్కి హరి, సురేష్, జయప్రకాష్, నల్లప్ప, వంశీ, అచ్చువల్లి రామాంజనేయులు, బాలు, శివ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: వాల్మీకులు, బోయల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి యావత్ వాల్మీకులంతా రుణపడి ఉంటామని ఉరవకొం డ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, వాల్మీకి సంఘం నియోజకవర్గ కార్యదర్శి డిష్ సురేష్ అన్నారు.



సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న వాల్మీకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం మండల కేంద్రంలో వాల్మీకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామంటూ నినదించారు. గత పాలకులు బోయ, వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేరుస్తామంటూ చెప్పి మోసగించారని మండిపడ్డారు. కార్యక్రమంలో గడేహోతూరు సర్పంచు సురేంద్ర, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాకెట్లబాబు, పార్టీ ఉపాధ్యక్షుడు ఉస్మాన్, వాల్మీకి సంఘం అధ్యక్షుడు రాకెట్ల శ్రీరాములు, బూత్ స్థాయి అధ్యక్షుడు ఓబుళేసు, బీసీ సెల్ కార్యదర్శి నెట్టికల్లు, వీఆర్పీఎస్ నాయకుడు శివ, నియోజకవర్గ నాయకుడు ముస్టూరు వెంకటేష్, యువజన నాయకుడు ఎద్దాటి రమేష్, ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్లబోతుల కిరణ్, ఎస్సీ సెల్ కార్యదర్శి ప్రభుదాస్, సీనియర్ నాయకుడు రామాంజనేయులు, వాల్మీకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తిలో లక్ష్మీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రథోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఉషశ్రీ చరణ్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆహ్వానించారు. సోమవారం సాయంత్రం కళ్యాణదుర్గంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆమెకు ఆహ్వాన పత్రిక అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర వీరశైవలింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, జిల్లాప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, రంగనాథస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఈశ్వర్, సర్పంచ్ రంగప్ప, ఎంపీటీసీ బూసప్ప పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

కూడేరు: మండలంలోని పి.నారాయణపురంలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం చేపట్టారు. పశు వైద్యాధికారి శ్వేత, గోపాలమిత్ర ఎర్రిస్వామి, సిబ్బందితో కలిసి 320 పశువులకు టీకాలు వేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో సోలార్ ప్యానెళ్ల దగ్ధం

బెళుగుప్ప: మండల కేంద్రానికి చెందిన రైతు బోయ శేఖర్ పొలంలో బోరుబావికి అమర్చుకున్న సోలార్ ప్యానెళ్లతో పాటు మూడున్నర ఎకరాల్లోని డ్రిప్‌వైర్లు ఆదివారం రాత్రి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి కాలిపోయాయి. సుమారు రూ.4.5 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో సోమవారం బెళుగుప్ప ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆస్పత్రి వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 320 మందికి పరీక్షలు నిర్వహించి 80 మందికి కంటి అద్దాలు, మందులను పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని బెంగళూరుకు తీసుకువెళ్లామని ఆర్గనైజర్ శివప్రకాశ్ తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మనోజ్, అధ్యక్షురాలు ప్రమీల, సభ్యులు పాల్గొన్నారు.

నేడు వారపు సంత వేలం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వారపు సంత వేలం నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు సోమవారం తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.25,000 ధరావత్తు చెల్లించాలన్నారు.

నేడు మార్కెట్ వేలం

రాయదుర్గంటౌన్: పురపాలకసంఘం పరిధిలో దినసరి, వారపు సంత మార్కెట్, జంతు వధశాల(కబేలా) సుంకం వసూళ్ల లీజుకు మంగళవారం వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

మక్కా మసీదులో ఇఫ్తార్ విందు

రాయదుర్గంటౌన్: ఓబుళాచారి రోడ్డు వద్ద ఉన్న మక్కా మసీదులో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. కాలనీకి చెందిన ముస్లింలు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితే ఉద్యమం

కళ్యాణదుర్గం: వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఉద్యమం తప్పదని జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ నాయక్ అన్నారు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద గిరిజన సంఘాలు నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచించాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు తిప్పానాయక్, కృష్ణానాయక్, ధనుంజయనాయక్, సూర్యనాయక్, గోపాల్, బాబు నాయక్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



జూటూరు రామనాథ (ఫైల్)

కళ్యాణదుర్గం: పట్టణానికి చెందిన జూటూరు రామనాథ మూడు రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. పోలీసుల వివరాల మేరకు .. పట్టణానికి చెందిన రామనాథ ఈనెల 25వ తేదీన సాయంత్రం ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా బయటికి వచ్చాడు. రాత్రి పొద్దుపోయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద ఆరా తీశారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి జయప్రకాష్ సోమవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టణ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే పట్టణ సీఐ(9490106284,) ఎస్ఐ (9502529982)కి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

కాంట్రాక్ట్ ఉద్యోగికి గాయాలు

రాయదుర్గంటౌన్: పురపాలకసంఘంలోని పారిశుధ్య విభాగంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న తిప్పేస్వామి సోమవారం చెరుకును ముక్కలు చేస్తున్న క్రమంలో చేతికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం అతడిని అనంతపురానికి తరలించారు. కాగా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్ చేస్తున్న చెరుకు రసం షాపుల వ్యాపారానికి సంబంధించి అనధికారికంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను ఉపయోగించుకోవడంతోనే ఈ ఘటన జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కర్ణాటక మద్యం స్వాధీనం

రాయదుర్గం రూరల్: పట్టణంలోని ఉలిగమ్మ దేవాలయం ఏరియాలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న కురుబ గురుప్రసాద్‌ను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు. అతడి నుంచి 45 టెట్రా ప్యాకెట్ల (90ఎంఎల్) స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

కళ్యాణదుర్గం: మండలంలోని కదరంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు (61) గుండెపోటుతో ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ఆ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నివిధాలుగా అండగా ఉంటానని అతడి భార్య లక్ష్మీదేవికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొమ్మన్న, సచివాలయాల కన్వీనర్ ఆంజినేయులు, నాయకులు భాస్కర్‌రెడ్డి, బ్రహ్మయ్య, సోమశేఖర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బొమ్మనహాళ్: ఎండు మిర్చి విక్రయించేందుకు వెళ్తూ కర్ణాటకలోని తమ్మేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవిందవాడ రైతులు దాసరి కేశప్ప, బోయ వంద్రప్ప అక్కడిక్కడే మృతి చెందగా మరో రైతు కుమ్మరి సోమన్న, డ్రైవర్ వన్నూరువల్లి తీవ్ర గాయాలపాలైన విషయం తెలిసిందే. సోమవారం ఎంపీపీ పద్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వన్నూరుస్వామి, వైస్ సర్పంచ్ తిప్పేస్వామి తదితరులు ఆ గ్రామానికి వెళ్లి మృతదేహాలకు పూలమాల వేసి నివాళుల్పరించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు 'వైఎస్సార్ ఆసరా' చెక్కుల పంపిణీ

బ్రహ్మసముద్రం/కుందుర్పి: బ్రహ్మసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న మూడో విడత ఆసరా వారోత్సవాల్లో మంత్రి ఉషశ్రీచరణ్ పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖరరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే కుందుర్పి మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి మంత్రి హాజరవుతారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, నాయకులు హాజరుకావాలన్నారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలోని శ్రీనివాస విద్యానికేతన్ క్రీడా ప్రాంగణంలో 'వైఎస్సార్ ఆసరా' మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీపీ పెద్దన్న, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలన్నారు.